జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 5 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 5




## పేదోడి కల నెరవేర్చిన ఇందిరమ్మ ప్రభుత్వం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ భైరు హరినాథ్ బాబు.**



# వేగం.. తీస్తోంది ప్రాణం..





**ఖమ్మం, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. పోలీసు రికార్డుల ప్రకారం సరాసరి రోజుకు రెండు ప్రమాదాలు, ఇద్దరు గాయాలపాలవుతున్నారు. అనధికారికంగా ప్రమాదాల సంఖ్య, గాయపడినవారి సంఖ్య నాలుగురెట్లు ఉంటుంది. కారు, బైక్, ఆటో ఇలా వాహనం ఏదైనా.. అతి వేగం అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నది.

నిత్యం ఎక్కడో ఒక చోట జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో రోడ్లు రక్తసిక్తమవుతున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రహదారులపై మద్యం షాపులు

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ, పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ సమన్వయంతో పనిచేయాల్సి ఉండగా సమన్వయం కొరవడినట్లు విమర్శలు వస్తున్నాయి. ప్రమాదాల నివారణకు రహదారులపై మద్యం షాపులు, బెల్ట్‌షాపులు నియంత్రించాల్సిన అధికారులు

### రైతు భరోసా రెండో విడత నిధుల జమ

## షెడ్యూల్ ఖరారు

ఖమ్మం, ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది రైతు భరోసా రెండో విడత నిధుల జమ పైన స్పష్టత ఇచ్చింది మూడు విడతల్లో రైతు భరోసా నిధులను జమ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అందులో భాగంగా తొలి విడత నిధులను విడుదల చేసింది. కాగా రెండో విడత నిధులు ఏ కేటగిరీలో రైతుల ఖాతాల్లో జమ చేయనుందో స్పష్టం చేసింది దీంతో రైతు భరోసా నిధుల కోసం వేచి చూస్తున్న రైతులకు రిలీఫ్ దక్కనుంది. రైతులకు తెలంగాణ ప్రభుత్వం



### మొక్కజొన్న రైతులకు

## బాసట..

**మద్దులపల్లి మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం..**

**హాజరైన మార్కెట్ చైర్మన్ భైరు హరినాథ్ బాబు..**



# పేదోడి కల నెరవేర్చిన ఇందిరమ్మ ప్రభుత్వం

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :**
ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ 9వ డివిజన్ ఎస్సి బిసి కాలనీలో నాగటి మణిబాబు వెన్నెల దంపతులకు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు ముఖ్యఅతిథిగా హాజరై కొత్తగా నిర్మించిన ఇంటిని ప్రారంభోత్సవం చేశారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరంగా మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గృహ నిర్మాణ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.పేదల సొంతింటి కల నెరవేరిందని పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక ప్రజాహిత పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా గృహం లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.అలాగే ఇతర సంక్షేమ పథకాల ద్వారా విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో కూడా ప్రజలకు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు 9వ డివిజన్ కౌన్సిలర్ కందుకూరు శేషమ్మ, వెంకటనారాయణ , 13వ డివిజన్ కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు బైరు ఉపేందర్, సంగాని వెంకటేష్ , బైరు కుటుంబరావు, పొదిల రాంబాబు, తోటమల లచ్చయ్య, తోటముల శ్రీను, నాగటి నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు బాసట..

## తుంబూరి దయాకర్ రెడ్డి..

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : మద్దులపల్లి మార్కెట్ నందు ఆదివారం నాడు మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏదులాపురం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏఎంసి మార్కెట్ యార్డ్ నందు, మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరియు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ప్రారంభించారు.రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వ లక్ష్యమని, దళారి చేతిలో రైతులు మోసపోవద్దని రైతు శ్రేయస్సుకోసం తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని బైరు హరినాథ్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సర్వ సభ్యులు, ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, వార్డు కౌన్సిలర్ కృష్ణకుమారి, శ్రీజ, రంగారావు, డి ఎం ఓ అలీం, డి సి ఓ గంగాధర్, మార్క్ ఫెడ్ డి ఎం సునీత , బి సి ఎం ఎస్ మేనేజర్ సందీప్, ఏవో మరియు సొసైటీ సీఈఓ ఆలీ, ఆరెంపుల సర్పంచ్ బండి సతీష్, స్థానిక రైతులు ప్రజాప్రతినిధులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లాలో కేంద్ర సహకార బ్యాంకులలో రెండవ స్థానం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖమ్మం- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో రైతులకు వివిధ రకాలైనటువంటి సేవలు అందిస్తూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను గత ఆర్థిక సంవత్సరం తో పోలిస్తే 878 కోట్లు వ్యాపారం పెంచుకొని మొత్తం 4338 కోట్ల వ్యాపారం చేసి రాష్ట్రంలో ఉన్న తొమ్మిది జిల్లా కేంద్ర సహకార బ్యాంకులలో రెండవ స్థానంలో నిలిచినది. అదేవిధంగా బ్యాంకు ఇచ్చిన రుణాలను సకాలంలో వసూలు చేసి నిరర్ధక ఆస్తుల శాతం 0.95 కి తగ్గించడం జరిగింది. గత ఏడాది 2024-25 సంవత్సరంలో 5 కోట్లు 30 లక్షలు లాభాలు రాగా ఈ ఏడాది అత్యధికంగా మునిపెన్నడూ లేని విధంగా 30 కోట్ల లాభాలు అర్జించింది, గత ఏడాది అర్జించినటువంటి లాభాలలో సంఘములు వాటాదనముపై ఆరు కోట్లు డివిడెంట్ ఇవ్వడం జరిగింది.ఇంతటి ఘన విజయానికి కారణమైనటువంటి బ్యాంకు మేనేజర్, సూపర్వైజర్లకి, స్టాఫ్ కి,సరైన దిశ నిర్దేశాలు ఇస్తూ ముందుకు నడిపినటువంటి బ్యాంకు సీనియర్ ఆఫీసర్లకు,మాతో వెన్నంటి ఉండి ఈ విజయానికి తోడ్పడిన సంఘ పర్సన్ ఇన్చార్జిలకు, సెక్రటరీలకు హృదయపూర్వక కృతజ్ఞతలు,యొక్క విలువైన సమయాన్ని కేటాయించి బ్యాంకును ముందుకు తీసుకెళ్లి ఇంతటి ఘన విజయానికి కారణమైనటువంటి బ్యాంకు పర్సన్ ఇంచార్జ్/జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి ధన్యవాదములు,బ్యాంకు యొక్క పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారి యొక్క సహాయ సహకారాలు అందిస్తూ బ్యాంకు ని లాభాల బాటలో తీసుకెళుతున్నటువంటి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి హృదయపూర్వక ధన్యవాదాలు.2026-27 ఆర్థిక సంవత్సరంలో కూడా రైతులకు ఇంకా మెరుగైన సేవలు అందిస్తూ ఇదే విధమైనటువంటి ఉత్సాహంతో పనిచేసి బ్యాంకు వ్యాపారాన్ని 6 వేల కోట్లకు తీసుకువెళ్లే దిశగా ఉద్యోగులందరూ కృషి చేయాలని బ్యాంకు సీఈఓ శ్రీ ఎన్.వి.ఆదిత్య తెలియజేశారు–




# హోటల్స్ పై టాస్క్ ఫోర్స్ దాడులు... ఆరు సిలిండర్స్ స్వాధీనం....

**నేలకొండపల్లి, ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి :**
నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న హోటల్స్ పై టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. మండల కేంద్రంలోని పలు హోటల్స్ లో గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్స్ ను వినియోగిస్తున్నారని సమాచారం మేరకు శనివారం దాడులు నిర్వహించారు. రెండు హోటల్స్ పై దాడులు చేయగా...కమర్షియల్స్ సిలిండర్స్ ను వినియోగించాల్సి ఉండగా...నిబంధనలకు విరుద్ధంగా గృహావసరాలకు వినియోగించే ఆరు గ్యాస్ సిలిండర్స్ ను గుర్తించారు. వాటిని స్వాధీనం స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ దాడులలో టాస్ఫోర్స్ ఎస్సై రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

## సైడ్ డ్రైయిన్స్ ను పరిశీలించిన డీఈఈ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి:**
స్థానిక మేజర్ పంచాయతీలో పంచాయతీరాజ్ డీఈఈ టి.వంశీ సైడ్ డ్రెయిన్స్ లను పరిశీలించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లోని పలు వార్డులలో శనివారం పర్యటించారు. నూతనంగా చేపట్టనున్న సైడ్ డ్రెయిన్స్ ను పరిశీలించారు. ఇంత కు ముందు నిర్మించిన సైడ్ డ్రెయిన్స్ ను తనిఖీ చేశారు. అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి. పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్. పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# వేగం తీస్తోంది ప్రాణం

ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల దూరం వరకు మద్యం షాపులు ఉండరాదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనపడటం లేదు. ఇంకోవైపు ఓవర్లోడ్తో వెళుతున్న ఇసుక, గ్రానైట్ లారీలు, ఆటోలపై చూసీచూడనట్లుగా రవాణాశాఖ వ్యవహరిస్తున్నది. నిత్యం వందలాది ఇసుక లారీలు, గ్రానైట్ లారీలు అధికలోడ్తో రవాణా సాగిస్తున్నప్పటికీ ఆర్టీఏ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
మరో ఇతర రహదారులను ఆనుకుని విచ్చల విడిగా దాబాలు, హోటళ్ళలో మద్యం సిట్టింగ్లు నడుస్తున్నాయి. జిల్లాలోని అన్ని గ్రామాల్లో రేషన్షాపులకు రెట్టింపుగా బెల్ట్షాపులు, దాబాలు నడుస్తున్నాయి. ఈ బెల్ట్షాపులు, దాబాల్లో 24 గంటలపాటు మద్యం అందుబాటులో ఉండడంతో వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మత్తులో వాహనంపై అదుపును కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్నారు.

## రైతు భరోసా రెండో విడత నిధుల జమ షెడ్యూల్ ఖరారు

మరో కీలక అప్డేట్ ఇచ్చింది రైతు భరోసా పథకంలో భాగంగా రెండో విడత నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. ఏప్రిల్ రెండో వారంలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సీఎం రేవంత్ తాజాగా రైతుల భరోసా నిధుల పైన సమీక్ష చేసారు రైతులకు ఇచ్చిన హామీ విధంగా నిధులు జమ చేయాలని నిర్దేశించారు అందులో భాగంగా ఆర్థిక శాఖ రూ.2,650 కోట్లను సమీకరించే పనిలో పడింది. ప్రభుత్వ ఖర్చులు ఇతర చెల్లింపులతో పాటుగా రైతులకు భరోసా కింద అవసరమైన నిధులు అందించేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేసారు రెండో విడతలో ఎకరానికి మించి భూమి ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు ముఖ్యంగా సుమారు 5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులు ఈ దఫాలో ప్రయోజనం పొందనున్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు.కాగా ప్రభుత్వం ఇప్పటికే మొదటి విడతలో ఇప్పటికే 70 లక్షల మంది రైతులకు రూ.3,590 కోట్లను మార్చి 22న జమ చేశారు. దీంతో వ్యవసాయ పనులకు కొంత ఆర్థిక ఊరట లభించింది. మిగతా రైతులకు మూడో విడతలో నిధులు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈనెల చివరినాటికి మొత్తం చెల్లింపులు పూర్తి చేయాలని నిర్ణయించింది అయితే ప్రతి సీజన్కు ఎకరాకు రూ.6 వేల చొప్పున సాయం అందిస్తున్న ప్రభుత్వం, మొత్తం పథకం అమలుకు దాదాపు రూ.9 వేల కోట్లు అవసరమని అంచనా వేసింది నిధుల పరిమితి కారణంగా ఈసారి మూడు దశల్లో డబ్బులు విడుదల చేస్తోంది ఇప్పుడు రెండో విడత నిధుల పైన స్పష్టత రావటంతో పెద్ద సంఖ్య లో రైతులకు ప్రయోజనం దక్కనుంది.

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష

**పోరాటం లేనిదే సమస్యలు పరిష్కారం కావు**
**టీ.డ.బ్ల్యూ.జే.ఎఫ్ హెచ్- 2843 వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**
**టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**
**ఖమ్మం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శి , కోశాధికారిలు గా నానబాల రామకృష్ణ అరవేపల్లి నగేష్ వేములకొండ రమేష్ కుమార్**






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం,పాలకులు చూపుతున్న వివక్ష,నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యుజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి పని చేస్తున్న పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడిచినా, ఇంతవరకు జర్నలిస్టులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని ఆయన ధ్వజమెత్తారు. అక్రెడిటేషన్ కార్డుల్లో కోత లేకుండా అర్హులైనజర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రకటించిన మ్యానిఫెస్టో అంశాలను అమలు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.జర్నలిస్టుల పట్ల గతంలో ఎన్నడూ లేని వివక్ష కొనసాగుతుందని, అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను గందరగోళం చేసి జర్నలిస్టులను ఆందోళన వైపుకు నెట్టారని అన్నారు. ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనను ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో చాలా ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఇళ్ళస్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్టుల సమస్యల, సంక్షేమం వైపు దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్,ఖమ్మం జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి నగేష్,లీగల్ అడ్వయిజర్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ జనరల్ బాడీ సమావేశంలో ఈ రోజున కొత్త కమిటీ ఎన్నిక

ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీ.డ.బ్ల్యూ.జే.ఎఫ్) హెచ్-2843 ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడుగా

నానబాల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి గా ఆర్వేపల్లి నగేష్,కోశాధికారి గా వేములకొండ రమేష్ కుమార్ ల తో పాటు పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా టి.బి.జే.ఎలి అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా, కార్యదర్శి కాసోజుశ్రీధర్,టీబీజేఏ ఖమ్మం నగర అధ్యక్షుడు వెలుగోటి వెంకట్,కార్యదర్శి నల్ల రాకేష్ రెడ్డి,టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నగర అధ్యక్షుడు గంటేల కుమార్,కార్యదర్శి కప్పల మధు ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆన్తోటి శ్రీనివాస్ కార్యదర్శి మల్లెల శిల్ప ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్ కార్యదర్శి చెరుకుమల్లి సతీష్ ,జిల్లా ఈసీ మెంబర్స్ కుంభం రవికుమార్,నాగేశ్వరరావు,నాగకృష్ణ,మామిడాల వీరబాబు, మహమ్మద్ షకిల్ పాషా, లింగాల రామ్మూర్తి, ఓరుగంటి కిరణ్, ఎలిశెట్టి రామకృష్ణ బాబు, కల్లేపల్లి లింగయ్య, స్వాతి, శివ, జగదీష్

గౌరవ ప్రధాన సలహాదారుడు జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.



# పీహెచ్సీ పనులను శర వేగంగా పూర్తి చేయాలి

## మెరుగైన వైద్య సేవలందించేందుకు చర్యలు
## జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి :**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతుల పనులను శర వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ ఆదేశించారు. మండలం లోని చెరువుమాధారం, నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్స్ ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత చెరువుమాదారం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రారంభం కు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా' ఏర్పాట్లు చేయాలని సూచించారు. హాస్పిటల్ వరకు సీసీ రోడ్డు ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడారు.. వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. హాస్పిటల్ చుట్టూ ప్రహరీ నిర్మాణం ను చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు....ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్గాగౌడ్, తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, పీఆర్ ఏఈ ప్రసాద్, వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్.కె.రాజేష్, డాక్టర్.శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాఘువపురంలో గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి'



**చింతకాని ఏప్రిల్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధి:**

చింతకాని మండల పరిధిలో రాఘవపురం గ్రామంలో సుమారు 500 ఎకరాల్లో యాసంగి మొక్కజొన్న పంట సాగు చేసినారు ఇప్పటివరకు రైతులు పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించేందుకు, మార్క్‌ఫెడ్ ద్వారా వెంటనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి క్వింటాకు రూ. 1,800–2,000 మాత్రమే దళారులు ఇస్తున్నారని, కనీస మద్దతు ధర అందడం లేదని రైతుల ఆవేదన.దళారుల దోపిడీని అరికట్టేందుకు, రైతులకు క్వింటాకు రూ. 2400–2500 మద్దతు ధర దక్కేలా, గ్రామ/మండల స్థాయిలలో కేంద్రాలు తెరవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతులు తమ పంటను మద్దతు ధరతో అమ్ముకునేందుకు, సంబంధిత మండల వ్యవసాయాధికారి లేదా మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సంప్రదించి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమాచారం ఇచ్చిన కొన్ని గ్రామాలలో మార్క్‌ఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దీనివల్ల రైతులు పండించిన పంట ఆరుగాలం పండించిన పంట చేతికి వచ్చేసరికి గిట్టిబాటు ధర లేక తీవ్ర మనస్థాపన గురవుతున్నారు . అకాల వర్షాలు పడుతున్నా, రైతులు పండించిన పంటలు తడిసి ముద్దవుతున్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంఘాలకతీతంగా రైతులను సేకరించి ప్రభుత్వంపై ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## అంగన్వాడి సెంటర్‌ను సందర్శించిన సూపర్వైజర్



చింతకాని ఏప్రిల్ 04ప్రజాజ్యోతి ప్రతినిధి :మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలో.. ప్రతినెలా నిర్వహించే..గర్భిణీలకు విహెచ్ఎన్ డి ఇంజక్షన్స్, పిల్లల ఎత్తు, బరువులను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా బాలింతలు, గర్భిణీలు మధ్యాహ్నం భోజనం అంగన్వాడి సెంటర్ వద్ద తీసుకోవాలని ప్రభుత్వం పౌష్టిక ఆహారం అందిస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో.. ఏఎన్ఎం రజిని, అంగన్వాడి టీచర్ కాసిమాల వెంకమ్మ, ఆశ వర్కర్ బందెల అరుణ, ఆయా యరమల పద్మ, గర్భిణీలు, బాలింతలు, ఇతరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన శాసన సభ్యులు మట్టా రాగమయి

వేంసూరు ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి

మండలం లో భరణిపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి ప్రారంభించారు ప్రజాపాలన లో పేదలకు సొంత ఇల్లు కల నెరవేరాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షలు వెచ్చించి మంచి ఇల్లు నిర్మాణం చేయటం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు అందులో భాగంగా శనివారం భరణిపాడు గ్రామంలో రెడ్డిబోయన వెంకటేశ్వరరావు సంధ్యారాణి దంపతుల ఇంటిని ప్రారంభించారు ఈ కార్యక్రమం లో మండల నాయకులు గ్రామ కమిటీ సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు



